క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి : పట్టణంలోని 33కేవీ సబ్‌స్టేషన్ షిఫ్టింగ్, హుస్నాబాద్ అండర్ పాస్ వద్ద మరమ్మతుల కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ సాయికృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు అర్బన్ కాలనీ, హుస్నాబాద్‌లో కొంత కాలనీ భాగంలో విద్యుత్ సరఫరాలో ఏర్పడుతుందని తెలిపారు. ఆయా కాలనీలకు చెందిన విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సరఫరాలో ఏర్పడే అంతరాయానికి సహకరించాలని కోరారు.

వరంగల్ సభను విజయవంతం చేయాలి

ఆలేరురూరల్ : వరంగల్‌లో ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆలేరు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బహిరంగ సభకు నాయకులు, కార్యకర్తలు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య, పుట్ట మల్లేష, మొరిగాడి వెంకటేష్, వెంకటయ్య, పంతం కృష్ణ, పత్తి వెంకటేష్, నర్సింహులు, రవి, బేతిరాములు, జింకల కృష్ణ, సదీర్‌కుమార్, కుండె సంపత్, జూకంటి ఉప్పలయ్య, కూళ్ల సిద్దులు, టింకు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట



కూలిన పాఠశాల ప్రహరీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు : పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండల పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను సోమవారం ఆయన సందర్శించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. ఇటీవల కూలిన ప్రహరీని పరిశీలించారు. ఆయన వెంట పాఠశాల ప్రిన్స్‌పల్ విజినా, సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరజన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, డైరెక్టర్లు బాలెంల విద్యసాగర్, చిత్తలూరి సోమన్న, ఇటికాల చిరంజీవి, బాలెంల సైదులు, శ్రీనివాస్‌రెడ్డి, గంగరాజు, పరుశురాములు, పవన్, జీవన్, వెంకన్న పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

మోత్కూరు : మోత్కూరు నుంచి ఉప్పల్ వరకు ఆర్టీసీ బస్సులు నడిపించాలని కోరుతూ కొండగడప మాజీ ఎంపీటీసీ ఎర్రవెల్లి పద్మనర్సయ్య సోమవారం ఎమ్మెల్యే మందుల సామేల్‌కు వినతి పత్రం అందజేశారు.

కనులపండువగా కల్యాణ మహోత్సవం



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

భువనగిరి: మండలంలోని పూర్ణగిరి శ్రీ సుదర్శన లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో సోమవారం స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని కనులపండువగా నిర్వహించారు. ఈ వేడుకలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రావి సురేందర్‌రెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

బొమ్మలరామారం : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండల కేంద్రంలో సోమవారం జరిగిన శ్రీ గట్టు మైసమ్మ తల్లి ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటి చైర్మన్ రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ రాజేష్, పీఏసీఎస్ చైర్మన్ బాల్ నర్సింహ, మల్లేష్, మహేష్, లక్ష్మారెడ్డి, వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

అయ్యప్ప దేవాలయంలో అన్నదానం

రామన్నపేట : మండలకేంద్రంలోని హరిహర పుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో సోమవారం స్వామివారి జన్మనక్షత్రాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పస్వామికి పంచామృతాలతో అభిషేకాలు చేసి పట్టు వస్త్రాలతో అలంకరించారు. ఆలయకమిటీ వారు భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బైరబోయిన లక్ష్మణ్, జాల శేఖర్ రెడ్డి, జెల్ల వెంకటేశం, కడారి మల్లేశం, మఠం శశిధర్, విశ్వరూపాచారి పలువురు భక్తులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను ఘ నంగా నిర్వహించారు. కార్యక్రమంలో దాచ రమేష్, పాండు, మల్లం నవీన్, యాస కిరణ్, మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ సర్పంచ్‌లు జన్నాయికోడె నగేష్, యాస లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహా చారి, ఎద్దు వెంకటేశ్వర్లు, ఎలగందుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌కు నివాళి

జిల్లావ్యాప్తంగా అంబేడ్కర్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పలు సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు చోట్ల అన్నదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులు పాల్గొన్నారు.

– సాక్షినెట్‌వర్క్



భువనగిరిటౌన్ : అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు



యాదగిరిగుట్ట: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, కాంగ్రెస్, ఎమ్మార్పీఎస్ నాయకులు



యాదగిరిగుట్ట: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గొంగిడి మహేందర్‌రెడ్డి



మోత్కూరు : అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సామేల్



భువనగిరిటౌన్ : అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు



భువనగిరి: బీజేపీ ఆధ్వర్యంలో..



గుండాల : మాసాన్‌పల్లిలో..



రాజాపేటలో..



యాదగిరిగుట్ట రూరల్: పెద్దకందుకూరులో..



వలిగొండ : అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎస్ఐ యుగంధర్



మోటకొండూర్‌లో..



చౌటుప్పల్ : వ్యవసాయ మార్కెట్‌లో..



రామన్నపేటలో..



ఆత్మకూరు(ఎం) : అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న నాయకులు



బొమ్మలరామారంలో..



అడ్డగూడూరులో..



భువనగిరిటౌన్ : మజ్జిగ పంపిణీ చేస్తున్న గుర్రాల ఫౌండేషన్ సభ్యులు



భూదాన్‌పోచంపల్లి : అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



సంస్థాన్ నారాయణపురంలో ..



రామన్నపేట : వెల్లంకిలో..



భువనగిరి: తాజ్‌పూర్‌లో..



యాదగిరిగుట్ట: సీపీఐ ఆధ్వర్యంలో..



మోత్కూరు : అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



భువనగిరిటౌన్ : గ్రేస్ చిల్డ్రన్స్ హోమ్‌లో..

ఎమ్మెల్యేకు మంత్రి పదవిపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదు

- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



మాట్లాడుతున్న కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ రూరల్: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవిపై ఉన్న శ్రద్ధ నియోజకవర్గ అభివృద్ధిపై లేదని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. మండలంలోని దామెరా గ్రామంలో సోమవారం చౌటుప్పల్,సంస్థాన్ నారయణపురం మండలాల పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలి మంత్రి పదవి కోసం పాకులాడడం సిగ్గు చేటని విమర్శించారు. ఈ నెల 27న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పల్లె రవికుమార్, ఆందోజు శంకరాచారి, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, మాధవరెడ్డి, ముప్పిడి శ్రీనివాస్, కొత్త పర్వతాలు, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, కిష్టయ్య, సత్తిరెడ్డి, మల్లేశం, తాడూరి పరమేష్, సుర్వి మల్లేష్, సత్తిరెడ్డి, పల్లె పుష్పారెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం



రామన్నపేట : పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం, అగ్నిమాపక సిబ్బంది

యాదగిరిగుట్ట: అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని యాదగిరిగుట్ట స్టేషన్ ఫైర్ ఆఫీసర్ అబ్దుల్ హవింద్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాలిస్సన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు అగ్నిమాపక సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

వారోత్సవాలను విజయవంతం చేయాలి

మోత్కూరు: అగ్నిమాపక వారోత్సవాలను విజయవంతం చేయాలని ఫైర్ స్టేషన్ ఎస్ఐ ఆర్.భీముడు అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక అధికారులు, సిబ్బందికి సోమవారం స్థానిక ఫైర్ స్టేషన్‌లో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మెన్ రామచంద్రం, జి.వెంకటేశ్వర్లు, సిబ్బంది జనార్ధన్, కుమార్, అర్వపల్లి, అమరేందర్‌రెడ్డి, రవీందర్, సాయిరామ్, నవీన్, నారాయణ, అంజయ్య, మోహన్‌రెడ్డి, సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

రామన్నపేట: మండల కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో అగ్నిప్రమాదాలు జరుగకుండా అగ్నిమాపక సిబ్బంది మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ మధుసూదన్‌రెడ్డి, డి.రామనర్సయ్య, ఆర్ బిక్కు, మీర్జా షఫీ, ఎం.పాండు, జె.వెంకటేశం, కృష్ణ, కె.రవి, ఇంద్రయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ క్లెయిమ్స్‌ను విడుదల చేయాలి

మోత్కూరు : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాల పెండింగ్ క్లెయిమ్స్‌ను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ.ఇమ్రాన్ డిమాండ్ చేశారు. సోమవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేసే కుట్రలు పన్నుతున్నాయన్నారు. ఈ నెల 15న మోటకొండూర్ మండల కేంద్రంలో నిర్వహించనున్న భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, కూరెళ్ల మచ్చగిరి, తొంట తిరుపతి, పులకరం మల్లేషం, గొలుసుల యాదగిరి, నర్సింహాచారి, భిక్షం, పవన్, మచ్చగిరి పాల్గొన్నారు.

రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి



ఆలేరురూరల్ : టంగుటూరులో దెబ్బతిన్న వరి పొలాన్ని పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

ఆలేరురూరల్ : అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని టుంగుటూరు, శారాజీపేట గ్రామాల్లో వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతన్నలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. ఎండ తీవ్రతతో భూగర్భ జలాలు ఇంకిపోయి వరి పంటలు ఎండిపోతున్నాయన్నారు. వరి పంటకు ఎకరాకు రూ.30వేలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆర్.కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి, భోగ శ్రీనివాస్, సురేందర్, బైరి మహేందర్ గౌడ్, కిషన్, సాయినాథ్, శంకర్, రవి, భాస్కర్, అమరేందర్‌రెడ్డి, కృష్ణమూర్తి, అనీల్, నాగరాజు, రమేష్, స్వామి, భాస్కర్, పరుశరాములు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు కేంద్ర పథకాలను తీసుకెళ్లాలి



భువనగిరి: బీజేపీ జెండా ఆవిష్కరిస్తున్న గూడూరు నారాయణ రెడ్డి

భువనగిరి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని సింగన్నగూడెం, ఎల్‌బీనగర్, రాంనగర్, ఇందిరానగర్, హన్మాన్‌వాడ, సంజీవనగర్, మాసుకుంట, రాయగిరి, అర్బన్‌కాలనీలో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు రావడమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఉత్సవాల జిల్లా కన్వీనర్ సుర్వి శ్రీనివాస్‌గౌడ్. నాయకులు పంచెద్దుల బలరాం, పడమటి జన్మోహన్‌రెడ్డి, బిక్షపతి, లక్ష్మీనారాయణ, ఉమా శంకర్, నల్లమాస సుమ, ఉడుత భాస్కర్, కిషన్, ప్రభాకర్, మహేష్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయం

చౌటుప్పల్ : పేదల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయమని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ అన్నారు. పట్టణ కేంద్రంలోని 19వ వార్డులో సోమవారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా మోర్చా సీనియర్ నాయకురాలు తడక సురేఖ పట్టణ బీజేపీ అధ్యక్షురాలు కడారి కల్పన, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, నాయకులు ముత్యాల భూపాల్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, వనం ధనుంజయ్య, గోశిక పురుషోత్తం, ఊడుగు వెంకటేశం, ఎడ్ల మహేశ్వర్‌రెడ్డి, ఊదరి రంగయ్య, మారగోని గణేష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని సుంకిశాలకు చెందిన పోలేపల్లి రాము ఇటీవల మృతి చెందాడు. గ్రామానికి చెందిన పైళ్ల సత్యనారాయణ రెడ్డి రమణమ్మ జ్ఞాపకార్థం పైళ్ల వెంకట్ రెడ్డి శాలిని దంపతులు సోమవారం మృతుడి కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో వరకాంతం రాజేందర్ రెడ్డి, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, మంచోజు పరిపూర్ణ చారి పాల్గొన్నారు.

మరిపడిగలో బడిబాట

గుండాల : మండలంలోని మరిపడిగ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ, బాలరాజు, మందుల కృష్ణయ్య, ఎండీ నిజామ్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మోటకొండూర్: మండలంలోని మాటూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆలేరు మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ పచ్చిమట్ల మధార్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఇల్లందుల మల్లేష్‌గౌడ్, జెన్నె సిద్దులు, పరుశరాములు, అశోక్, నర్సయ్య, రాజు, బాలరాజు తదితరులు ఉన్నారు.

వలిగొండ : మండలంలోని నర్సాపురం, ఎం. తుర్కపెల్లి, దుప్పెల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలుసం సతీష్, కట్టెల నర్సయ్య, పలుసం వెంకన్న, ఏపీఎం ఝూని, సి.సి రవీందర్, నర్సింహ, కార్యదర్శులు చంద్రమౌళి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని పాదయాత్ర



పాదయాత్ర చేస్తున్న యాదగిరి

చౌటుప్పల్ : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని రాంనగర్‌కాలనీకి చెందిన యువకుడు బోదుల యాదగిరి సోమవారం నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు శ్రీపార్వతి జడలరామలింగేశ్వరస్వామి దేవాలయం వరకు పాదయాత్ర ప్రారంభించాడు. రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలవాలని గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్నవరం శ్రీసత్యనారాయణస్వామి దేవాలయం వరకు సైకిల్‌యాత్ర నిర్వహించి తన అభిమానాన్ని చాటుకున్నాడు.

అధిష్టానం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

మోత్కూరు : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తానని అధిష్టానం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి కోరారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలకు కోమటిరెడ్డి బ్రదర్స్ అన్ని విధాలా అండగా నిలుస్తున్నారన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బుషిపాక రమేష్, మార్కెట్ డైరెక్టర్ ఎం.డి.సమీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి కారుపోతుల వెంకన్న, నాయకులు మెంట నగేష్, ఎరసానిపల్లి సందీప్, మెంట సురేష్, అన్నెపు పద్మ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

రామన్నపేట : అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం మండలకేంద్రంలో స్వచ్ఛంద సేవా సామాజిక కార్యకర్తల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎస్ఐ పి.మల్లయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కుర్మేటి నవీన్‌కుమార్, నోముల యాదగిరి, మేడి సంతోష్, రాజు, వినయ్, నోముల ప్రవీన్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులను ఆదుకోవాలి

చౌటుప్పల్ రూరల్: ప్రమాదంలో గాయపడిన గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాగీరు కిష్టయ్య కోరారు. మండలంలోని ఎల్లగిరి గ్రామంలో తాటి చెట్టు పైనుంచి జారి పడి గాయాలపాలైన గీతకార్మికుడు మారగోని పెద్ద అంజయ్యను సోమవారం ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మారగోని అశోక్,జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ ఇందిరా సత్తిరెడ్డి ఉన్నారు.

పల్లెపహాడ్ వాసికి అంబేడ్కర్ జాతీయ పురస్కారం



యాదగిరి

ఆత్మకూరు(ఎం): మండలంలోని పల్లెపహడ్ గ్రా మానికి చెందిన గజెల్లి యాదగిరి అంబేడ్కర్ జాతీయ పురస్కారానికి ఎంపిక య్యారు. ది పెయి ర్ విజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేసే ఈ పురస్కారానికి యాదగిరిని ఎంపిక చేసినట్లు సోమవారం ఫౌండేషన్ ప్రతినిధులు ప్రకటించారు. అవార్డుకు ఎంపికైన యాదగిరిని బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ పి. పూర్ణచందర్‌రాజు, ప్రిన్సిపాల్ పావని కోటేశ్వరి అభినందించారు.

భూ భారతి ప్రారంభోత్సవాన్ని వీక్షించిన అధికారులు, రైతులు

అడ్డగూడూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి ప్రారంభోత్సవ ప్రత్యక్ష ప్రసారాన్ని మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం అధికారులు, రైతులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, ఏఓ పాండురంగాచారి, ఏఈఓలు దయాకర్ అక్షర, రైతులు లాడినేని నాగయ్య, పూర్ణచందర్, లింగమల్లు పాల్గొన్నారు.

నేవూరి పిచ్చమ్మకు నివాళి

మోత్కూరు : మండలంలోని దాచారం గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేవూరి ధర్మేందర్‌రెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ ఇటీవల మృతి చెందింది. సోమవారం పలువురు నాయకులు ధర్మేందర్‌రెడ్డిని పరామర్శించారు. పిచ్చమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో ఎమ్మెల్యే మందుల సామేల్, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్, కర్నె ప్రభాకర్, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు దూదిమెట్ల బాలరాజు యాదవ్, వై.సతీష్‌రెడ్డి, చర్లపల్లి కార్పొరేటర్ దొంతు శ్రీదేవి, నాయకులు పొన్నబోయిన రమేష్, జంగ శ్రీను, గజ్జి మల్లేష్, దాసరి తిరుమలేష్, సోంమల్లు, జంగ శివ, సాయి, బయ్యని పిచ్చయ్య, మర్రి అనిల్‌కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.